మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# విద్యార్థులు రాయడంలో నైపుణ్యం సాధించాలి..

## వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**కొత్తకోట,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** విద్యార్థులు రాయడంలో నైపుణ్యం పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.శుక్రవారం కొత్తకోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు.పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చదవడంతో పాటు రాయడంలో నైపుణ్యం సాధించాలని సూచించారు.పాఠశాలకు నిత్యం రావాలని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు.పదో తరగతి విద్యార్థుల రివిజన్ టెస్టుల మార్కులను పరిశీలన చేశారు.పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మంచిగా రాసి చక్కని ప్రతిభ కనబర్చాలని సూచించారు.బాగా చదివి వాటిని గుర్తుపెట్టుకుని పరీక్షలో ఉన్నతంగా రాణించాలని విషెస్ చెప్పారు.ఐదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ..మధ్యాహ్న భోజనం ఎలా ఉందని ఆరా తీశారు.మెనూ సక్రమంగా పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఎంఈవో,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే పాలమూరు అభివృద్ధి..

## సిడబ్ల్యుసి ఆహ్వానితులు,చల్లా వంశీచందర్ రెడ్డి

**అమరచింత,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ద్వారానే పాలమూరు అభివృద్ధి జరుగుతుందని సిడబ్ల్యుసి ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీచందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాలమూరు న్యాయ పాదయాత్ర మూడవరోజు అమరచింత పట్టణానికి చేరుకుంది.పాలమూరు న్యాయ పాదయాత్ర రథసారథి చల్ల అమరచింత పట్టణానికి చేరుకుంది. పాలమూరు న్యాయ పాదయాత్ర రథసారథి చల్ల వంశీచందర్ రెడ్డికి అమరచింత పట్టణ,మండల కాంగ్రెస్ కార్యకర్తలు బానసంచ కాల్చిస్తూ డోలు,నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి సిడబ్ల్యుసి ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి పూలమాలలు వేశారు.అనంతరం పట్టణంలోని రాజవాలి దర్గాకు చెద్దర్ను తల పై మోస్తూ రాజవలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో,వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయాలని ఆయన ప్రజలను కోరారు.అలాగే 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితులు అమరచింత పట్టణ ప్రజలు నన్ను ఎంపీ ఎన్నికలలో ఓడిన అమరచింత ప్రజలు మెజార్టీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమంలో పోరాటాలకు ఉద్యమాలకు అమరచింత రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు.మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించినట్ల ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రిగా ప్రమాణం చేసిన తక్షణమే రెండు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని ఆయన అన్నారు.రాష్ట్రంలో,కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి,పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి,అయూబ్ ఖాన్,విష్ణువర్ధన్ రెడ్డి,బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి.



అమరచింతలో కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న సి డబ్ల్యుసి ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి

# రోడ్డు ప్రమాదాలు జరిగే చౌరస్తాలను పరిశీలించిన ఎస్పీ

**జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ**

**జిల్లా ఏఎస్పీ, డీఎస్పీలు,సిఐలతో కలిసి బాలానగర్ చౌరస్తా పరిశీలన**

**బాలానగర్,ఫిబ్రవరి02 ప్రభాతవార్త:**చౌరస్తా ప్రధాన రహదారుల కూడలిలో, రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కలసి కట్టుగా ముందుకెళ్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు జిల్లా ఏఎస్పీ, డీఎస్పీలు, జడ్చర్ల రూరల్ సిఐ, బాలానగర్ ఎస్సై తదితరులతో కలిసి బాలానగర్ చౌరస్తా ప్రాంతాన్ని, పెద్దాయపల్లి చౌరస్తాలను ఎస్పీ పరిశీలించారు. గత నెలలో బాలానగర్ చౌరస్తాలో శుక్రవారం సంతరోజు రోడ్డు ప్రమాదం జరిగి ఐదుమంది దుర్మరణం పాలైన విషయం పాఠకులకు విదితమే. శుక్రవారం సంతరోజు కావడంతో బాలానగర్ చౌరస్తా ప్రాంతాన్ని, అలాగే యాక్సిడెంట్ అయ్యే హాట్స్పాట్ చౌరస్తాలను దశల వారిగా పరిశీలించడం జరుగుతుందని ఇలాంటి చౌరస్తాలలో వాహనాల వేగాన్ని తగ్గించేందుకు జిఎంఆర్‌తో చర్చించామని, సిమెంట్ స్పీడ్ బ్రేకర్స్ ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను, రోడ్డు ప్రమాదాల నివారణకోసం వారు కూడా సానుకూలంగా స్పందించి ముందుకురావడం జరిగిందన్నారు.ప్రజల ప్రాణాలు కాపాడటమే అతిముఖ్యమైన అంశమని ఈవిషయంలో ఇటు జిఎంఆర్ కావచ్చు,పోలీసులుకావచ్చు,స్థానిక ప్రజలుకావచ్చు ప్రతిఒక్కరి సహకారం ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని ఎస్పీ అన్నారు.ప్రతి శుక్రవారం తాను బాలానగర్ లాంటి చౌరస్తా ప్రాంతాలను పరిశీలించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనిం గ్ ఐపిఎస్ చిత్తరంజన్, మహబూబ్‌నగర్ ఎఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జునగౌడ్, బాలానగర్ ఎస్సై తిరుపాజీ, స్థానిక నాయకులు తిరుపతి, మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాలు జరిగే చౌరస్తాలను పరిశీలిస్తున్న ఎస్పీ

# తరచూ తనీఖీ చేయొచ్చు..

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం ప్రారంభించిన కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము అందుబాటులోకి రావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. రూ. 2 కోట్ల వ్యయంతో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో నిర్మించిన నూతన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము కలెక్టరేట్ ఆవరణలో ఉండడం వల్ల తరచు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తనిఖీకి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సందర్శనకు, అనువుగా ఉంటుందని, దీంతోపాటు, 24 గంటల భద్రత కల్పించేందుకు, కలెక్టర్, అదనపు కలెక్టర్ల లాంటి ఉన్నతాధికారులు తరచు తనిఖీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఈనెల 5వ తేదీ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ ప్రారంభం అవుతున్న దృష్ట్యా అవసరమైన అన్నిఏర్పాట్లను చేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా మొదటి తనిఖీకి సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీలకు ముందే లేఖద్వారా తెలియజేయాలని అన్నారు. సంబంధిత ఎన్నికలవిభాగం అధికారులు ఈవిషయంపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరించి అందరూ హాజరయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన అన్నిరకాల అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ విషయంపై సంబంధిత ఈఆర్‌ఓలు చర్యలు తీసుకోవాలని,ఏఈఆర్‌ఓలు సైతం ప్రత్యేకదృష్టి కేంద్రీకరించివెంటనే అభ్యంతరాల పరిష్కారానికి కృషిచేయాల్సిందిగా ఆదేశించారు.మహబూబ్‌నగర్ ఈఆర్‌ఓ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జడ్చర్ల ఈఆర్‌ఓ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, దేవరకద్ర ఈఆర్వో, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, టిఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్‌రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



గోదామును ప్రారంభిస్తున్న కలెక్టర్ రవినాయక్

# వేసవిలో దాహార్తి తీర్చేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**- పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలి - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట,ఫిబ్రవరి02 ప్రభాతవార్త:**రానున్న వేసవి కాలంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు అధికారులు సమయపాలన పాటించి ముందస్తు చర్యలు చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు లేక ప్రజలు అల్లాడవద్దని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు ప్రజలతో మమేకమై దాహార్తిని తీర్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి కావడంతో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైందని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి గ్రామాలాభివృద్ధికి బాటలు వేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలు, అధికారులు సత్స సంబంధాలతో కొనసాగి ఎలాంటి సమస్యలు లేకుండా గ్రామాలను ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలి..

**19 నుంచి మన్యంకొండ బ్రహ్మోత్సవాలు..**

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు**

**బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

**పాల్గొన్న కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** ఈనెల 19 నుండి మార్చి 27 వరకు నిర్వహించనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఆయన జిల్లా కలెక్టర్ జి. రవినాయక్‌తో కలిసి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన మన్యకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం గత సంవత్సరానికి మించి ఎక్కువ మంది భక్తులు రావచ్చని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం వల్ల మహిళలు ఎక్కువమంది వస్తారని, ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన తాగునీరు, శానిటేషన్, టాయిలెట్లు, బందోబస్తు రద్దీ నియంత్రణ వంటి సౌకర్యాలను కల్పించాలని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా స్వామివారి దర్శనం సులభంగా అయ్యేలా చూడాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయడం, అలాగే వివిధ శాఖల అధికారులకు అప్పగించిన విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 24న స్వామివారి గరుడ వాహనసేవ, రథోత్సవం అలాగే మార్చి 25న అలివేలు మంగతాయారు తిరుకళ్యాణోత్సవం, రాత్రి రథోత్సవం ఉంటాయని ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అలాగే ఇతర రద్దీ రోజులలో సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్‌శాఖ తరపున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆర్టీసి తగినన్ని బస్సులు నడపాలని, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే ఎక్కువ బస్సులు నడపాలని, వైద్యారోగ్యశాఖ తరపున కొండపై, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు, డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని జనరేటర్ ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ద్వారా కొండపైన, దిగువన అవసరమైన అగ్నిమాపక సాధనాలతో సిద్ధంగా ఉండాలని, 5.కి.మీ.ల పరిధిలో మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్అండ్‌బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన విస్తృత ప్రచారం నిర్వహించాలని డిపిఆర్‌ఓను ఆదేశించారు. శానిటేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలని డిపిఓను ఆదేశించగా, ఉద్యానశాఖ ద్వారా బ్రహ్మోత్సవాల సమయంలో దేవాలయం చుట్టుపక్కల పూల అలంకరణతో పాటు, మొక్కల ఏర్పాటు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్రత కమిటి, ఫెస్టివల్ కమిటి, వాటర్, శానిటేషన్ కమిటి, ఫుడ్ కమిటి వంటి కమిటీలను ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ప్రొహిబిషనరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చిత్తరంజన్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు, మన్యంకొండ దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్, డీఎస్పీ మహేష్, జిల్లా అధికారులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులు



హాజరైన అధికారులు

# మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం..

**ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్**

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం శ్రీ వెంకటేశ్వర కన్వెన్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి సత్యవతిరాథోడ్,మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ గిడ్డంగుల శాఖ ఛైర్మన్ రజిని సాయిచంద్, చిట్టెం సుచరిత రామ్మోహన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయించే ఎంపి అభ్యర్థి ఎవరైనా సరే ఆ అభ్యర్థిని అందరం కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరాయని, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ఇప్పుడున్న కాంగ్రెస్ రెండు నెలలు గడిచినా ఒక్క పథకం ప్రవేశపెట్టలేదని అన్నారు.ఎన్నికలఇంఛార్జి,మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల తెచ్చామని, ఐటి టవర్‌ను కట్టామని, బిఆర్ఎస్, బిజెపి ఒక్కటే అని తప్పుడు సమాచారం చేసి ప్రజలను కాంగ్రెస్ నాయకులు తప్పుదోవ పట్టించారన్నారు.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎవరు అధైర్యపడవద్దని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. సంగంబండ రిజర్వాయర్ నుండి కాలువల ద్వారా నీళ్లందించి పంట పొలాలను కాపాడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తూ వారు పట్టించుకోవడం లేదని అలాంటి వ్యక్తి రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని వారన్నారు. కార్యక్రమంలో వివిధ మండల పార్టీ అధ్యక్షులు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం



హాజరైన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

# ఫిబ్రవరి 2వ తేదీ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త:**కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు . ఫిబ్రవరి 2వ తేదీ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం 19వ వార్షికోత్సం సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్బీ సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టరేట్ లోని ప్రజావాని హాల్లో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కోవిడ్ కష్టకాలంలో గ్రామాల్లో పేదలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి ఉపాధి హామీ పథకం అండగా నిలిచిందన్నారు. రూరల్ ట్రాన్స్ఫర్మేషన్‌లో ఎంఎన్ఆర్ఈ జీఎస్ ది కీలక పాత్ర అని పేర్కొన్నారు.ఈసందర్భంగా డిఆర్‌డివో సిబ్బందికి ఎంఎన్ఆర్ఈజీఎస్ 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదనపుకలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్‌లో నరేగాది కీలక పాత్ర అన్నారు.భవిష్యత్తులో కూడా ఈస్కీమ్‌ను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ నంసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అపద్బాంధవుడు...

**- నేటి నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు - ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**



ఆంజనేయస్వామి ఆలయం



స్వామి మూల విరాట్



పెద్ద రథోత్సతవం

**ఊర్కొండ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** ఊర్కొండపేట ఆంజనేయస్వామి భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అపద్బాంధువుడిగా ఊర్కొండపేట ఆంజనేయస్వామి నిలుస్తున్నారు. ఆపద మొక్కుల ఆంజనేయుడు ఉత్సవాలకు సంసిద్ధమవుతున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామ శివారులో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం అతి పురాతన చరిత్ర కలిగినది. కల్వకుర్తి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే దారిలో ఊర్కొండ మండల కేంద్రానికి 2.5 కిలోమీటర్ల దూరంలో రెండు గుట్టల మధ్య ఆలయం వెలిసింది. నేటి నుంచి ప్రారంభం కానున్న జాతరకు దేవాదాయ శాఖ అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు వేలాది భక్తులు ఇతర ప్రాంతాల నుంచి తరలివస్తుంటారు. స్వామి వారికి ప్రతి సంవత్సరం పుష్యబహుళ అమావాస్య తిథుల ప్రకారం ఉత్సవాలు జరిపిస్తుంటారు. రథోత్సవం, శకటోత్సవం, ఉత్సవాలకు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. ఆలయం ఎదుట ఉన్న ఎత్తైన గుట్టలపై ఉన్న కోనేరులో ఎప్పటికి నీరు ఉండటం ఎంతో ప్రత్యేకత. ప్రతి శని, మంగళవారాలు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి దర్శించుకోవడంతో పాటు వ్రతాలు, వాహన పూజలు చేయిస్తుంటారు. రథోత్సవానికి ఆలయ అధికారులు ఎత్తైన ఇనుముతో తయారు చేసిన రథం ఆకట్టుకునేలా నిలుస్తోంది. పెద్ద రథోత్సవానికి అశేష భక్తజనం హాజరై రథోత్సవంలో భాగస్వాము లవు తారు. ఆంజనేయస్వామి వారి ప్రతిమ మూర్తి ఆరడుగులు కలిగి ఉండి కాళికావర్చస్సుతో ఉంటుంది. ఎత్తైన గర్భగుడి, విశాలమైన ప్రాకారాలు, సత్రాలతో చూపరులకు ఆలయ సముదాయం రాజదర్బారులా కనిపిస్తుంది. ఆంజనేయుడికి ఎక్కడ లేని విధంగా ఊర్కొండపేటలో వెలిసిన ఆంజనేయుడికి సింధూర లేపనము ఉండదు. స్వామి వారికి నిత్యపూజలతో పాటు అర్చకులు ప్రత్యేక అలంకరణలు చేస్తారు.

**ఆలయ ఆవరణలో ఎత్తైన శంకరుడి విగ్రహం... దర్గా...**

ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎత్తైన శంకరుడి విగ్రహం భక్తులకు కనువిందు చేస్తోంది. సుమారు 40 అడుగులు ఎత్తులో ఉండగా ఆలయంలో పూజలు చేసిన ప్రతి ఒక్కరు దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయ సన్నిధిలో శంకరుడి విగ్రహంతో పాటు మైబుబ్ సుహాని దర్గా కూడా ఉంది. భక్తులు ఆంజనే యుడిని, శంక రుడితో పాటు దర్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తుంటారు. ఆలయ ఆవరణలో శంకరుడు, దర్గాలు భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..



**ఉత్సవాలకు సర్వం సిద్ధం...**

**సత్యచంద్రారెడ్డి ఆలయ ఈఓ**

ఆంజనేయసా వ్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. నేటి నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు భక్తులు నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలుగకుండా పకడ్బంది చర్యలు చేపట్టాం. ఆలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం.



## మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** 26వ వార్డు చందాపూర్ రోడ్డు సమీపన శ్రీరంగాపురం గ్రామానికి చెందిన అజీజ్ పాషా గుండెపోటుతో చనిపోయినారు తూడి మేఘా రెడ్డి ఎమ్మెల్యే ఇట్టి విషయాన్ని తెలిసిన వెంటనే అజిత్ పాషా కుటుంబానికి ఫోను ద్వారా ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం మున్సిపల్ కోఆప్షన్ ఎస్కే ఖైరున్ షఫీ ద్వారా అందించడం జరిగింది.

## ముదిరాజ్ గ్రామ కమిటీ సభ్యులకు సన్మానం



**వెల్దండ, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** ముదిరాజ్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర శ్రీను ముదిరాజ్, ఉపాధ్యక్షులు తుంగ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు యెన్నం భూపతిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ సంఘ సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కార సాధనకు కృషి చేయాలన్నారు. సన్మానించిన వారిలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, కృష్ణా ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, పుల్లయ్య, రమేష్, సమీర్ అహ్మెద్ షేక్, గోపాల్, రామకృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రారంభం



**వెల్దండ, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మండలంలోని చెర్కూర్, బర్కత్‌పల్లి, గానుగట్టుతాండ గ్రామాలకు నూతన బస్సు సౌకర్యాన్ని ఆర్టీసీ అధికారులు కల్పించడంతో గానుగట్టుతాండ గ్రామానికి విచ్చేసిన బస్సును మాజీ సర్పంచ్ పత్యానాయక్ పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులతో పాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మహేశ్వరం డిపో నుంచి బస్సు సౌకర్యాం కల్పించారని, దీనిని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వాల్యా, కిషన్, గోపాల్, పకీర, లాలు, శంకర్, భీముడు, రాజుతో పాటు గ్రామస్తులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి దుర్మరణం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** హైదరాబాద్, శ్రీశైలం హైవేపై రాజు రాచులూరు గేట్ దగ్గర శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న మాధవరం వెంకట్రావు మృతి చెందారు. అచ్చంపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా రాజులూరు గేట్ సమీపంలో ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె అన్నారు. మృతుని భార్య అచ్చంపేట మండలం పులిజాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తుంది. పిల్లలిద్దరూ హైదరాబాద్‌లో విద్యనభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయుడి మృతిపట్ల మండల విద్యాధికారి రామారావు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, మండల నోడల్ అధికారి చంద్రశేఖర్, ఎస్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల సుదర్శన్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్, ఆర్.కృష్ణ, విజయ్‌కుమార్, తుమ్మల సురేందర్‌రెడ్డి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుఅర్జునయ్యలు సంతాపం వ్యక్తం చేశారు. మా గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అకాల మరణంతో పాఠశాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



గ్రామ శివారులో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

**లింగాల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** వరి పంటల్లో చీడ,పీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టి మందులు పిచికారి చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారం లింగాల గ్రామ శివారులోని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటకు జింక్ లోపం ఉందని నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. జింక్ సల్ఫేట్ వేసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే పంట నాశనమవుతుందని, మెళకువలు పాటించి జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల జొన్న పంట దగ్ధం



**అలంపూరు ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన బోయ శ్రీను రైతు పొలంలో ఉన్న విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ వల్ల జొన్న పంట దగ్ధమైన ఘటన చోటచేసుకుంది. అక్కడ ఉన్న స్థానిక రైతులు మంటలు అదుపుచేయడంతో పక్క పొలంలో ఉన్న పం టలు నష్టం కాకుండా కాపాడగలిగారు. రెవన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన బోయ శ్రీను అనే వ్యక్తి 1.5 జొన్న పంట సాగు చేయడం అందులో బోరు మోటార్ కొరకు లాగిన విద్యుత్ వైర్లు షార్ట్ సిర్క్యూట్ కావడంతో చేతికొచ్చిన పంట దద్ధమైనట్టు ఆయన తెలిపారు. రైతుకు దాదాపులక్ష రూపాయలు దాకా నష్టం వాటిలినట్టు పంచనామా నిర్వహించారు. పంట నష్టం జరిగిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బాలుడు గౌతమ్‌కు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరగడంతో నిమ్స్ ఆస్పత్రిలో చికత్స పొందుతున్నాడు . గ్రామ సర్పంచ్ కుప్పిరెడ్డి వరలక్ష్మీ చంద్రారెడ్డిల కుమారుడు అశోక్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శుక్రవారం బాలుడిని పరామర్శించారు.

# కంపుకొడుతున్న కాలనీలు..

- ఇండ్ల మధ్యలో పందుల స్వైర విహారం
- దోమల బారిన కాలనీలు..ఇబ్బందులో ప్రజలు
- పట్టించుకునే నాథుడు ఎవరు..?



ఇండ్ల ముందు మురుగునీరుతో దర్శనమిస్తున్న కాలనీ



కాలనీలో కంప చెట్లు మొలసిన దృశ్యం

**గోపాలపేట,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడ్డ కాలనీలలో మురికి కాలువలు లేక పారిశుద్ధ్యం లోపించి కాలనీలు మురికి కంపు కొడుతున్నాయి....వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలో కాలనీలు వెలసిన నాటి నుంచి నేటి వరకు కూడా కాలువలు ఏర్పాటు చేయక పోవడం పట్ల కాలనీలో పారిశుద్ధ్యం లోపించి కంపు కొడుతున్నాయి. అంతేకాక కాలనీలోని ప్రజలు అంటూ అనారోగ్యాలతో ఇబ్బందులకు గురవుతున్నారు.దశాబ్దాలు గడుస్తున్నా కూడా కాలనీలలో కనీస సౌకర్యాలకు నోచుకోక లేకపోవడం సోచనీయం ఎన్నో ప్రభుత్వాలు వస్తూ పోతున్నాయి తప్ప ఈ కాలనీలు మాత్రం మెరుగు పడటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీ ప్రజలు ఎన్నో మార్లు తమ కాలనీలో సమస్యలు ఉన్నాయని ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకొచ్చిన ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు విమర్శిస్తున్నారు.కాలనీలలో సిసి రోడ్లు లేక మురుగు కాలువలు లేక మురుగునీరంతా ఇళ్ల ముందే తాండ మాడుతుంది.ఆ మురుగునీటిలోని పందులు స్వైర విహారం చేస్తూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రోడ్ల సౌకర్యం లేకపోవడం పట్ల ఇండ్ల ముందు ముళ్ళ చెట్లు పెరిగి అద్వానంగా మారాయి.ప్రజలకు కనీస అవసరాలు అయినా అందించి ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రత్యేక అధికారుల పాలనలోనైనా మా కాలనీ సమస్యలను పరిష్కరిస్తారని కాలనీవాసులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.కాబట్టి ఉన్నత అధికారులు దృష్టి సారించి కాలనీలోని సమస్యలను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

**ఎవరు పట్టించుకోలేదు : గాజుల కోదండం గోపాలపేట**



మా కాలనీలోని సమస్యలను ఎన్నోమార్లు ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లినా కూడా పరిష్కారానికి నోచుకోలేదు.మా కాలనీలలో దోమలు పందులు స్వైర విహారం చేస్తున్నాయి.వీటివల్ల రోగాల బారిన పడుతున్నాము.ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకాలనీలో పర్యటించి మాసమస్యల పరిష్కారానికి దారి చూపాలి.

**డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి: శ్రీధర్ ఆచారి గోపాలపేట**



బస్టాండ్ సమీపంలో ఉన్న మా కాలనీలో మురుగు కాలువలు కాలువలు లేకపోవడం పట్ల ముందు మురుగునీరు చేరుకొని దోమలు పందులు పాములు విష కీటకాలు పంచరిస్తున్నాయి.సంబంధిత ప్రత్యేక అధికారులు చొరవ చూపి మా కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలి.

# పదవులు కాదు ప్రజాసేవే శాశ్వతం

- ప్రజాసేవ చేసే వారు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు
- ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ
- పదవి కాలం ముగిసిన సర్పంచ్‌లకు ఘన సన్మానం



సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** ప్రజా సేవలకు అంకితభావంతో పనిచేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని, పదవులు శాశ్వతం కాదు ప్రజా సేవే శాశ్వతమని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అన్నారు.శుక్రవారం కంటోనిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో గ్రామ మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణతో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులను పూలమాలలు,శాలువాలతో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల ప్రగతితోనే దేశం పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో సుపరిపాలనందిస్తూ పల్లె ప్రగతికి పాటు పడే ప్రజాప్రతినిధు లకు ప్రజలు అండగా నిలుస్తారన్నారు. అన్ని బలాల కన్న ప్రజా బలంగొప్పదని,ప్రజాబలాన్ని పొందిన వాడునిజమైన నాయకుడవుతారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సర్పంచ్‌లు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందే విధంగా పనిచేస్తూ అందరికి స్ఫూర్తిగా నిలిచిన సర్పంచ్‌ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, గ్రామస్తులు ఉన్నారు.

# శిక్షణతో మహిళలు సాధికారత సాధించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు



మహిళకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు

**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి02 ప్రభాతవార్త:** మహిళలు సాధికారత సాధించడానికి ఆర్థికంగా,సామాజికంగా ఎదగడానికి నైపుణ్యత గల శిక్షణ ఎం తో అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అక్షయ గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మహిళల సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటి కౌన్సిల్, జిల్లా ఉపాధి కల్పన సమన్వయంతో మహిళలకు ఏర్పా టు చేసిన వివిధ నైపుణ్యత గల శిక్షణ కార్యక్రమాలు అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వతహాగా ఆర్థికంగానిలబడడానికి శిక్షణ ఎంతో అవసరమని మహిళలకు బ్యూటీషియన్ శిక్షణ వంటి రంగాలలో తాము ఉన్న ప్రాంతాలలోనే ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చన్నారు. అదే విధంగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ యాదగిరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ఉత్తమ అందిస్తున్న రాయతీ, బ్యాంకు లోన్లు, ఇతర సదుపాయాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక, జిల్లా పరిశ్రమ జనరల్ మేనేజర్ యాదగిరి,గద్వాల మున్సిపల్ కమిషనర్ నరసింహులు, పరిశ్రమల కేంద్రం మేనేజర్ అనిమిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటి కౌన్సిల్ కో ఆర్డినేటర్ నాగదుర్గ, మాస్టర్ ట్రైనర్ రామరాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధిహామీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది

**జడ్చర్ల,ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకం కింద పనిచేసే కూలీలకు ఇది ఒక వరం లాంటిదని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీపాద్ పేర్కొన్నారు. మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ గ్రామ నర్సరీలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన స్థానిక నర్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్‌చేసి కూలీలకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని 2005లో చట్టం చేయగా 2006 ఫిబ్రవరి 2న రాష్ట్రంలో అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం వల్ల వలసల నివారణతో పాటు జీవన ప్రమాణాలు పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా ఈ పథకం ముఖ్యపాత్ర పోషించి ఎంతోమంది కూలీలకు కడుపు నింపిందని ఆయన అన్నారు. ఈ పథకం కింద గ్రామాలలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, స్మశాన వాటికలు, సెగ్రిగేషన షెడ్డులు కూడా ఏర్పాటు చేసుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకున్నామని ఏపిడి కొనియాడారు.గ్రామం మరింత అభివృద్ధి చెందేందుకు గాను ప్రతి పనిలో కూలీల సంఖ్య పెంచాలని శ్రీపాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం 100 రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలను పూలమాలలు, శాలువాలతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఎపిఓ భాస్కర్, ఈసీ కృష్ణయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు వేణు, సునిత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంకులో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించాలి

- డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఎం.శేఖర్



మాట్లాడుతున్న డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఎం. శేఖర్

**లింగాల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** డిసిసిబి బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఎం. శేఖర్ కోరారు. శుక్రవారం మండలంలోని దత్తారం, సూరపూర్, లింగాల సింగిల్‌విండో కార్యాలయంలో రైతులకు ఆర్థిక, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి బ్యాంకు మేనేజర్ శేఖర్ మాట్లాడుతూ 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గలవారు డిసిసిబి బ్యాంకు అకౌంట్ తీసుకుని సంవత్సరానికి రూ. 436 చెల్లిస్తే ఏ ప్రమాదం జరిగిన రూ. 2 లక్షల భీమా వర్తిస్తుందని తెలిపారు. అదే విధంగా50 నుండి70 వయస్సు ఉన్నవారు రూ.20 చెల్లిస్తే ప్రధాన సురక్ష యోజన పథకం కింద మరణిస్తే రూ. 2 లక్షల ప్రమాద భీమా (యాక్సిడెంట్)వర్తిస్తుందని తెలిపారు. డిసిసిబి బ్యాంకులో ఎకరానికి 4లక్షల వరకు రుణంపొందవచ్చన్నారు.లోన్‌లు బర్రెలు, గొర్రెలు, హౌసింగ్ లోన్లు ఇవ్వడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబిఫీల్డ్ ఆఫీసర్‌మోహన్, సూపర్‌వైజర్ వెంకటయ్య ,రైతులు శ్రీనివాస్‌యాదవ్, సుధాకర్, సురేష్, సీఈఓ పాండు, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర

**బిజినపల్లి,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకమైందని పోలేపల్లి సర్పంచ్ అశోక్ తన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చారని గ్రామస్తులు అన్నారు. పోలేపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్‌ల పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గతంతో పోలిస్తే పోలేపల్లి గ్రామాన్ని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధివైపు తీసుకెళ్లారని అభినందించారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు నిస్సహాయకులకు పింఛన్లు అందించి సర్పంచ్‌గా తనదైన పాత్ర పోషించారని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఫ్యూల, ఉపసర్పంచ్ వసంతకుమార్, వార్డు సభ్యులు బాలచందర్, సువర్ణ శంకరమ్మ, మల్లేష్, మహేష్ అలివేల గ్రామస్తులు మహేందర్, శ్రీశైలం, రాము, శివ, వెంకటయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట ఎస్సైగా సుజాత



ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె. సుజాత

**మూసాపేట,ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** మూసాపేట ఎస్సైగా కె.సుజాత బాధ్యతలు చేపట్టారు. మూసాపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాసులు బదిలీపై ఉండవల్లి వెళ్లగా అతని స్థానంలో మహబూబ్‌నగర్ టూ టౌన్ నుండి మూసాపేట ఎస్సైగా గురువారం కె.సుజాత బాధ్యతలు చేపట్టారు.

## కృష్ణ ఎస్సైగా నవీద్



ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నవీద్

**కృష్ణ,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :** కృష్ణ మండల కేంద్రంలో కృష్ణ గ్రామ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా నవీద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై కృష్ణ ఎస్సైగా రావడం జరిగింది. ఇంతకు ముందు కృష్ణఎస్సైగా ఉన్న విజయభాస్కర్ మహబూబ్‌నగర్ విఆర్‌కు బదిలీ అయ్యారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని నవీద్ తెలిపారు.

## బిజినపల్లి ఎస్సైగా నాగశేఖర్‌రెడ్డి

**బిజినపల్లి,ఫిబ్రవరి2 ప్రభాతవార్త:** బిజినపల్లి ఎస్సైగా పి. నాగశేఖర్‌రెడ్డిని నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జోగులాంబ గద్వాల జిల్లాలో సిపిఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న నాగశేఖర్‌రెడ్డిని బిజినపల్లి ఎస్సైగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## కొత్తగా ఎన్నికైన నర్సింగ్ ఆఫీసర్లకు అభినందనలు



**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 31వ తేదీన లాల్ బహదూర్ స్టేడియంలో వైద్యశాఖలో కొత్తగా ఎన్నికైన స్టాఫ్ నర్సులుగా ఎంపికైన సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యాంసుందర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని రోజులపాటు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వివిధ విభాగాలలో విధి నిర్వహణలో బాగా పనిచేశారని ఎక్కడ పనిచేసిన పేద ప్రజలకు వైద్య రంగంలో మంచి సేవలు అందించాలని మంచిపేరు తీసుకురావాలని ఈసంద్భంగా స్టాఫ్ నర్సులను కోరారు. ప్రభుత్వం స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు కల్పించి కుటుంబంలో ఆనందం నింపి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

## గొర్రె పొటేలును చంపిన చిరుతపులి



మృతిచెందిన పొటేలు కళేబరాలను పరిశీలిస్తున్న బీట్ ఆఫీసర్ శివాజీ

**లింగాల,ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** గొర్రె పొటేలును చిరుతపులి చంపిన సంఘటన మండల పరిధిలోని పాత ధారారం గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలో చోటు చేసుకుంది. ఫారెస్టు అధికారులు తెలిపిన వివ రాలు ఈ విధంగా ఉన్నాయి. పాత ధారారం గ్రామానికి చెందిన నిమ్మల మహేష్ నాలుగు రోజుల క్రితం గొర్రెల మందను గ్రామ సమీపంలోని అటవి ప్రాంతానికి మేపడానికి తీసుకువెళ్లాడు. గురువారం గొర్రెల మంద లో గొర్రె పొటేలు కనిపించలేదు. తిరిగి అటవి ప్రాంతానికి వెళ్లి చూడగా పొటేలు కళేబరాలు కనిపించాయి. వెంటనే ఫారెస్టు అధికారులకు సమా చారం ఇవ్వగా ఏరియా బీట్ ఆఫీసర్ శివాజీ వచ్చి పరిశీలించగా పొటే ల్‌పై దాడి చేసింది చిరుతపులిగా గుర్తించారు. అటవి ప్రాంతంలో పులు లుసంచరిస్తున్నాయని కాపలాదారులు అటవి ప్రాంతంలోకి వెళ్లకూడదని సూచించారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని నిమ్మల మహేష్ కోరారు.

## మహబూబ్‌నగర్ స్థానానికి సంజీవ్ ముదిరాజ్ దరఖాస్తు



దరఖాస్తు చేసుకుంటున్న సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధిభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి ఒక సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్‌పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో 9క్షల మంది బిసిలు ఉన్నారని, వీరిలో 4.50 లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు టికెట్ల కేటాయింపులో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న సోనియాగాంధి, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీల ఆలోచనల మేరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## ఆశలకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి

**కొత్తకోట,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ఆశ కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జె భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ యాస్మియా బేగంకు సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 16 ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి సమ్మె కొనసాగుతుందని చెప్పారు.ఫిక్స్డ్ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యాక్షులు బొబ్బిలి నిక్సన్,అధ్యక్షురాలు మంజుల,కాంచన,బుచ్చమ్మ,పుష్ప చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయం చేసుకుంటే సమస్యలు నిర్ణీత కాలంలో పరిష్కారం అవుతాయి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**కొత్తకోట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** సమన్వయం చేసుకుంటే సమస్యలు నిర్ణీత కాలంలో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024.25 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి 2024.25 సంవత్సరానికి గాను రూ. 9.13 కోట్ల అంచనా బడ్జెట్ ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... బడ్జెట్ సమావేశం సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య గ్యాప్ లేకుండా అందరూ సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలన్నారు. సమన్వయం చేసు కుంటే సమస్యలు నిర్ణీతకాలంలో పరిష్కారం అవుతాయన్నారు. కొత్తకోట మున్సిపాలిటీలో నీటి ఎద్దడిని తొలగించేందుకు ప్రణాళికలు సిద్దం చేయా లని కమిషనర్‌కు సూచించారు. ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ, డిజిటలైజేషన్ విషయంలో సహకరించిన అధికారు లందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బందిలో కమ్యూనికేషన్ గ్యాప్ ఉండకూడదని.. మున్సిపాలిటీలో ఉన్న సమస్యలు అన్ని వేగంగా దేశల వారీగా పరిష్కరించి అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్తకోటలో నీటి సమస్య పరిష్కారం చేసేందుకు ఎంతో శ్రమించి జలాశయం నుంచి నీటి విడుదలకు అనుమతించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అభినందనలు తెలిపారు. కొత్తకోటలో మార్కెట్ నిర్మాణానికి రెవెన్యూ అధికారుల సహకారంతో పూర్తి చేసేందుకు ప్రయత్ని స్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, కొత్తకోటలో 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మార్చేందుకు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కరెంటు విషయం లో ప్రజలు ఎలాంటి దిగులు చెందవద్దని 24 గంటలు కరెంటు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నీటి, శానిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం అధికారులతో సమన్వయంతో చర్చించి ముందుకు వెళ్లేలా కృషి చేస్తామన్నారు. రోడ్ల విస్తరణ పనులు కొనసాగించి, కొత్తకోట ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కొత్తకోట లో ఉర్దూ కళాశాల ఏర్పాటుకు మంత్రితో చర్చించినట్లు వెల్లడించారు.

## డిప్యూటేషన్ల పేరుతో లక్షల్లో వసూలు?

**- ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా విద్యాధికారి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** అక్రమ డిప్యూటేషన్‌లతో మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో లక్షలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిస్తున్నాయి. ఎక్కడైతే ఉపాధ్యాయులు అవసరానికి మంచి ఉన్న చోట నుంచి ఎక్కడైతే ఉపాధ్యాయులు అవసరం ఉందో అక్కడికి డిప్యూటేషన్ పంపించాల్సి ఉంటుంది. అయితే డిప్యూటేషన్ పేరుతో జిల్లా విద్యాధికారులు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అవసరం లేని చోట కూడా ఉపాధ్యాయులను తమ ఇష్టం వచ్చిన ప్రాంతాలకు పంపిస్తూ కావాలనే ఖాళీలు చూయిస్తూ అక్రమ డిప్యూటేషన్ పేరుతో పంపిస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి శివారుప్రాంతాల్లోని వివిధ ప్రాంతాలకు అక్రమ డిప్యూటేషన్లతో కాలంవెళ్లదీస్తున్నారు. తమకున్న పలుకుబడి, సంఘాల అండదండలతోఈ తంతుకొనసాగిస్తున్నారు. పాలమూరు సుమారు 20 మంది, షాద్‌నగర్‌లో 60మందికి ఉపాధ్యాయులు డిప్యూటేషన్ వెళ్లడంతో సమారు 12పాఠశాలలుమూతపడ్డట్లుపలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు ఘన స్వాగతం



**కొత్తకోట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ్ పాదయాత్రలో పాల్గొనేందుకు ఆత్మకూరు విచ్చేసిన నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కొత్తకోట చౌరస్తాలో దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శి బోయజ్, రావుల జితేంద్ర నాథ్‌రెడ్డి, రావుల కర్ణాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మిషేక్, గొల్లబాబు, మోహన్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో చిరుత పులుల సంచారం.. భయాందోళనలో ప్రజలు

**ఖిల్లా ఘణపురం, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** మండలంలో చిరుత పులుల సంచారంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గడిచిన రెండు మాసాలుగా మండలంలోని పలు గ్రామాలలో గొర్రెల మందలు పశువులపై చిరుతపులులు దాడి చేసి గొర్రెలు మే పశువులను తింటున్నాయని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. నెల రోజుల క్రితం మలికిమియపల్లి గ్రామానికి చెందిన సిద్దే పర్వతాలు పశువుల కొట్టం పై దాడి చేసి దూడను తిన్నాయని అదే గ్రామానికి చెందిన వసురంతాండ రైలు బద్రు నాయక్ గొర్రెల పై దాడి చేసి ఒక గొర్రె పిల్లను సమీపంలోని బోడగట్టు పైకి ఎత్తుకుపోయింది వారం రోజులపాటు బోడగట్టుపై రెండు చిరుతపులులు సంచరిస్తున్నాయని ఈర్లతాండ గ్రామపంచాయతీల ప్రజలు వీడియోలు తీసి ఆటవీ శాఖ అధికారులకు పంపించారు. వారు మూడకట్టు పై సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఆడవాళ్లు కనపడలేదన్నారు. గడిచిన 15 రోజులుగా పర్వతాపూర్ షాపూర్ గ్రామాల రైతులు మేకలను గొర్రెలను మేపుతుండగా చిరుత పులి దాడి చేసి మేకలను ఎత్తుకుపోయినట్లు ఫోటోలు తీశారు. ఆటవీ శాఖ అధికారులు మాత్రం చిరుత పులి కాదని అనుమానం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రానికి చెందిన కాగితాల నగేష్ తన మేకలను ఎర్రగుంట పరిధిలో మేతకు తీసుకువెళ్లగా చిరుతపులి మేకను ఎత్తుకుపోయిందని మేకను చిరుత తింటున్న దృశ్యాలను వీడియో తీసి వాట్సాప్‌లో పెట్టారు గతంలో వీడియోలు పంపిన చిరుత పులి స్పష్టంగా కనిపించడం లేదని అయినా కావచ్చుని అనుమానం వ్యక్తం చేశారు. గత గురువారం మేకను తింటున్న చిరుతపులి మేకల కాపరి నగేష్ వీడియో తీశారని ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి వెంటనే చిరుతపులని బంధించాలని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## శంషాబాద్‌లో కుక్కల దాడిలో నాగారం బాలుడు మృతి

**దేవరకద్ర, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో దేవరకద్ర మండలం నాగారం గ్రామానికి చెందిన బాలుడు కుక్కల దాడిలో మృతి చెందాడు. నాగారం గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నాగారం గ్రామానికి చెందిన సూర్యకుమార్, యాదమ్మ దంపతులు గత కొన్ని రోజుల క్రితం బతుకు దెరువు కోసం హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్‌కు వెళ్లి అక్కడ వారు పూరిగుడిసె వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతులకు ఏడాది వయసు గల కొడుకు ఉన్నాడు. అయితే గురువారం రాత్రి ఎప్పటిలాగానే ఇంట్లో వీరు నిద్రకు ఉపక్రమించారు. అయితే యాదమ్మ నిండు గర్భిణీ కావడంతో ఆసుపత్రిలో చేరింది. అయితే రాత్రివేళ బాలుడు పాలకోసం ఏడుస్తుండగా ఆ ప్రాంతంలో ఉన్న వీధి కుక్కలు వీరి గుడిసెలోకి చొరబడి ఆ బాలుడిని ఈడ్చుకెళ్లి చంపేశాయి. ఈ దంపతులకు ఇప్పటికే ఇద్దరు కొడుకులు పుట్టి చనిపోగా మళ్లీ బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో నాగారంలో విషాదం అలుముకుంది.

## నిమ్స్ ఆసుపత్రిలో బాధితులకు పరామర్శ

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** హైదరాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందినబాధితులను శుక్రవారం ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన రుక్కన్న. పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామానికి చెందిన నాగమ్మను, వనపర్తి మండలం క్రిష్టగిరి కి చెందిన బాలరాజును, అదేవిధంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఘణపురం మండలంమేడి బాయ్ తాండాకు చెందిన బద్యాను ఎమ్మెల్యే పరమర్శించారు. గతంలోనే నాలుగు లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే మరో నాలుగు లక్షలకు ఎల్‌ఓసి అందజేయాల్సిందిగా వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరికి ప్రభుత్వం తరపున అందించే ఎల్‌ఓసిలను అందించి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెలేనయ వైద్యులను కోరారు. ఎమ్మెల్యే వెంట ఖిల్లా ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్‌సాయిచరణ్ రెడ్డిఆయా బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**పాన్‌గల్, ఫిబ్రవరి2 , ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రతి ఒక్కరూ రక్తహీనత పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, విధిగా వైద్య పరీక్షలు చేయించుకుని రక్త హీనతను అధిగమించాలని ఆర్బీఎస్ కే డాక్టర్ హరీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగావిద్యార్థులకుహిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఐరన్ విటమిన్‌సిమాత్రలు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు పౌష్టికాహారం విధిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య హెల్త్ అసిస్టెంట్లు రామ్ చంద్రయ్య సతీష్ ఏఎన్ఎం నాగేశ్వర సిబ్బంది స్వప్న ఉమా ఆశా కార్యకర్తలు రేణుక కవిత తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఉపాధి హామీ పథకం ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**పాన్‌గల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం కేక్ కట్ చేసి ఉపాధి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కూలీలకు పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించే పథకాలను ప్రజలకు అందేలా చేసి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కురుమయ్య టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాలి : గద్వాల జిల్లా అదపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు**



విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న అదనపు కలెక్టర్, బిసి సంక్షేమ అధికారులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** జీవితంలో ఏదైనా సాధించాలంటే చదువు అన్నింటికి మూలమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లాలోని బాల భవన్‌లో ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక వెనకబాటుతనం చదువుకోవడానికి అడ్డుకాదని, చదువును యజ్ఞంలా భావించి చదవాలన్నారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ మార్గ నిర్దేశక తరగతుల గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు చదువు అనేది వారి మానసిక ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తుందని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు చదవాలనే పట్టుదల ఉండాలని అన్నారు. రెండు నెలలలో జరగబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10/10 ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెడ్‌షీట్స్, స్కూల్ బ్యాగులు, ఆల్ ఇన్ వన్‌గైడ్స్, వాటర్ బాటిల్స్, బకెట్, మగ్గు, టవల్, స్వెటర్‌లతో పాటు ప్లేట్, గ్లాస్, షూస్, నాలుగుజతల యూనిఫామ్స్, స్పోర్ట్స్ కిట్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ, బిసి సంక్షేమశాఖ జిల్లా అధికారిని శ్వేత ప్రియదర్శిని, మహబూబ్‌నగర్ సైకియాట్రిస్టు లక్ష్మన్న, సరోజ, వార్డెన్లు ప్రమీల, సుజాత, సుధీర్, శేఖర్, జయరాం సంబంధిత అధికారులు, హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ప్రత్యేక తరగతులు
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి
- ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన ఉద్యోగులకు సన్మానం



ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన ఉద్యోగులకు సన్మానిస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ బిసి వసతి గృహాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంత శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు కృషి చేయాలని జిల్లా బీసీ అభివృద్ధి బీరం సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికార బీరం సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. చదువులో వెనుకబడి విద్యార్థులపై వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిక చేసిన వసతి గృహాలలో ట్యూటర్ల చేత ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసి పరీక్షలు అంటే విద్యార్థుల్లో ఉండే భయం పోగొట్టాలని పరీక్షల్లో అన్ని ప్రశ్నలకు సమాధాన రాసి వారు ఉత్తీర్ణులయ్యేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అంతకుముందు 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన కొత్తకోట వసతి గృహ సంక్షేమ అధికారి బీ. విజయ, గోపాల్ పేట వసతి గృహంలో కామాటీగా పనిచేస్తున్న ఎం మాధవ కుమార్‌ను సన్మానించిఅభినందించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, బి జి. అమృత సాగర్, కే. మాధవి, బి. శివయ్య, పి. కుమారస్వామి, ఎస్. రమేష్ గౌడ్, ఎం. జీవిత, బి. విజయ, కే. కురుమూర్తి, టీ. నరేష్, ఎండి రఫీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో లక్ష్యాలను సాధించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



ఉపాధి సిబ్బందిని సన్మానించిన జిల్లా కలెక్టర్, డిఆర్‌డిఎ పిడి

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 19 సంవ్సరాలు అయిన సందర్భంగా సమీ కృత కలెక్టరేట్‌లో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్య సాధనలో విశ్రమించకూడదని, ఉపాధి హామీ పథకంలో లక్ష్యాలు సాధించడానికి సిబ్బంది మరింత కష్టపడాలన్నారు. అందరూ కష్టపడితే మంచి ఫలితాలు పొందవచ్చు. ఈ సందర్భంగా కేక్ కట్ చేస్తూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక పని దినాలు చేసిన గద్వాల మండలానికి చెందిన దుబ్బన్న, గోపాల్, రాజును శాలువాతో కలెక్టర్ సన్మానించారు. మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకంలో సలహాలు, సూచనలు ఇస్తున్న కలెక్టర్ బిఎం సంతోష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అపూర్వ చౌహాన్‌ను సిబ్బంది శాలువాతో సన్మానించారు. సిబ్బంది సహకారంతో మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తామని డిఆర్‌డిఓ ఉమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, అదనపు డిఆర్‌డిఓ నాగేంద్ర, డిపిఓ శ్యాంసుందర్, ఎఓ సిద్దయ్య, అన్ని మండలాల ఎపిఓ, ఈసి, టిఏ, ఏసీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** నారాయణపేటకు మంజూరైన మెడికల్ కళాశాలను ఈ సంవత్సరమే ప్రారంభించేందుకు గాను నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని, అలాగే మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మాణంలో ఉన్న కొత్త జిల్లా ఆసుపత్రిని పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రారంభానికి తప్పనిసరిగా 220 పడకలతో జిల్లా ఆసుపత్రిని నిర్వహించాల్సి ఉండడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పై అంతస్తు భవనంలోని రెండు వార్డులలో అదనంగా మరో 60 పడకలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంజిత్‌కుమార్‌కు కలెక్టర్ సూచించారు. జిల్లా ఆసుపత్రిలోని పలు వార్డుల పైకప్పు పెచ్చులూడి ఉండడంతో వెంటనే వాటి మరమ్మతు పనులను చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పై అంతస్తు భవనంలో 60 పడకలతో కలిపి జిల్లా ఆసుపత్రిలో 120 పడకలు, అలాగే పాత బస్టాండ్ వద్ద గల చిన్న పిల్లల వంద పడకల ఆసుపత్రి కలిపి మొత్తం 220 పడకలు అవుతాయని కలెక్టర్ తెలిపారు. మెడికల్ కళాశాలను ప్రారంభిస్తే కొత్తగా వచ్చే వైద్య నిపుణుల వసతి కోసం కలెక్టరేట్ సమీపంలోని బృందావన్ కాలనీలో గల బాలప్పకు చెందిన అపార్టుమెంట్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూంల ఫ్లాట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. అపార్టుమెంట్‌లో పది డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లను అద్దెకు తీసుకునేందుకు కలెక్టర్ కోయ శ్రీహర్ష అపార్టుమెంట్ యజమానికి సూచించారు. అనంతరం కలెక్టర్ మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మిస్తున్న కొత్త జిల్లా ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రి భవనంలోని రెండో అంతస్తులో విశాలమైన హాల్స్‌ను మెడికల్ కళాశాల మొదటి సంవత్సర తరగతుల నిర్వహణ కోసం పరిశీలించారు. వాటితో పాటు 4 ల్యాబ్‌ల ఏర్పాటుకు అవసరమైన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలో రెండో అంతస్తులో మిగిలిన పనులన్నింటిని నెలరోజుల్లో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ జైపాల్‌రెడ్డి, సంబంధిత ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మొన్న హామీ ఇచ్చి..నిన్న నెరవేర్చి

**- వికలాంగుడికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే యెన్నం**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తాను హామీ ఇస్తే నెరవేరుస్తానని, చెబితే చేసి చూపిస్తానని రుజువు చేశారు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి. విద్యా యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రలన్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే యెన్నంను కలిసితన గోడుకు వెల్లబుచ్చుకున్నాడు లాలయ్య అనే దివ్యాంగుడు. తనకు చాలా ఇబ్బందిగా ఉందని ట్రై సైకిల్ ఇప్పించాలనికోరారు. ఈమేరకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంక్షేమ శాఖ అధికారి జ్యోతితో ఫోన్‌లో మాట్లాడారు. లాయయ్యకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వాలని ఆదేశించారు. ఈమేరకు 24గంటల్లోనే ఎమ్మెల్యే హామీ నెరవేరింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లాలయ్యకు ఎలక్ట్రిక్ స్కూటిని ఎమ్మెల్యే అందజేశారు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఎమ్మెల్యే యెన్నం పై ప్రశంసలు కురిపిస్తున్నారు.



లాలయ్యకు ఎలక్ట్రిక్ స్కూటీని అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

## గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా జై. కళ్యాణ్‌నాయక్ ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నరసింహ, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, సాయి తదితరులు కళ్యాణ్‌నాయక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన ఆదివాసులకు, భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని, దానికి నిదర్శనమే, దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా గిరిజన ఆదివాసి వర్గానికి చెందిన ముర్మును నియమించడమే దానికి నిదర్శనమన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మరోసారి కేంద్రంలో నరేంద్రమోడీని ప్రధానిగా చూడాలన్నది దేశ ప్రజల అకాంక్ష అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** తెల్కపల్లికి చెందిన ఉపాధ్యాయుడు వెంకట్రావు (45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెంకట్రావు తనకారులో హైదరాబాద్‌కు వెళ్తుండగాతుక్కుగూడవద్ద ఆయన కారును కంటైనర్ ఢీకొట్టారు. ఈ ఘటనలో వెంకటరావు అక్కడికక్కడే మృతి చెందారు. కంటైనర్ డ్రైవర్ పరార్‌లో ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులుకేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్నిపోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## బిజేపి నూతన జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు డి నారాయణ వనపర్తి బిజెపి టౌన్ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి అసెంబ్లీ 9 మండల బిజెపి అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కి సన్మానం ఘనంగా చేశారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిని దిగ్విజయంగా ఘనంగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది. వనపర్తిలో 33 వార్డులలో సమస్యలు చాలా ఉన్నాయి రోడ్డు కటింగ్‌లో ఇంకా రోడ్డు వెయ్యకుండా యూకో బ్యాంక్ టర్నింగ్ లో రోడ్డు వెయ్యలేదు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మరి వారి దృష్టికి తీసుకెళ్లినాము వారుపెద్ద మనసుతో వనపర్తిలో ప్రజలకు న్యాయం చేస్తామని రోడ్డు కటింగ్‌లో చాలా మందికి అన్యాయం జరిగిందని కచ్చితంగా వారికి న్యాయం చేస్తామని అదేవిధంగా నరేంద్ర మోడీ యొక్క పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తామని మాట ఇవ్వడం జరిగింది పార్లమెంటు ఎలక్షన్లలో మండల అధ్యక్షులు వారి మండలాలలో బిజెపికి మెజార్టీ రావాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఘన్పూర్ మండల అధ్యక్షులు నవీన్‌రెడ్డి మండల అధ్యక్షులు భగవంతు యాదవ్ గోపాల్పేట్ మండల అధ్యక్షులు అరవింద్‌రెడ్డి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వెంకటస్వామి రేవల్లి మండల అధ్యక్షులు అజయ్ గౌడ్ పాల్గొన్నారు. ఘనంగా శాలువాతో సన్మానం చేసినారు.

## నూతన ఎస్సై రవికి స్వాగతం

**రాజాపూర్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** రాజాపూర్ నూతన ఎస్సై రవికి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రవికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అలాగే రాజాపూర్ పోలీస్ స్టేషన్ నుండి మహబూబ్‌నగర్ విఆర్‌కు బదిలీపై వెళుతున్న ఎస్సై వెంకట్‌రెడ్డికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన ఎస్సై రవికి మహబూబ్‌నగర్ బదిలీపై వెళ్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డికిపూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని శాంతి భద్రతలు కాపాడడంలో ఇప్పుడే ముందుంటానని శాంతి భద్రతలకు మండల ప్రజలు వివిధ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన అన్నారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో మండలంలోని అన్ని పార్టీల నాయకులు ప్రజలు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షులు లింగం, సీనియర్ నాయకులు చుక్క నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ రాజు, మేకల శ్రీనివాస్, చింతకింది కృష్ణ, చరణ్, రహమద్‌పాషా, వీరేష్ నాయక్, రాజు పాల్గొన్నారు.

## గావ్ చలో అభియాన్ విజయవంతం చేద్దాం

- కేంద్రలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమే
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు



**జడ్చర్ల, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త:** కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఏర్పడుతుందనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీలో బిజెపి పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా గావ్ చలో (బస్తి చలో పోదాం) అభియాన్ కార్యక్రమ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తద్వారా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలన్నరు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా మార్గదర్శకత్వంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాలను బస్తీలో అన్ని బూతుల్లో విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. కేంద్రంలో మూడవసారి నరెంద్రమోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సామల నర్సింలు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణయ్య, సీనియర్ నాయకులు సీతారాం, ఎంబి బాలకృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా నాయకులుబుక్క నవీన్, మురళీకృష్ణ, సాహితిరెడ్డి, శ్రీనాథ్, వివిధ మోర్చాల అధ్యక్షులు పిట్టల నరేష్, జగదీష్, అంజలి, అమర్నాథ్‌గౌడ్, శక్తి కేంద్ర ఇంఛార్జిలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.